తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
24 జూలై 2025
పేజీలు : 10

## ప్రతి నిరుపేద కుటుంబానికి

# తెల్ల రేషన్ కార్డు

◆ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 23 (జనం సాక్షి):** రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లు తెలిపారు. బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమా దేవి, ఇతర అధికారులతో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్



రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతు ందని ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకం ద్వారా రూ.200 కోట్ల మంది మహిళలకు లబ్ధి

- రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు
- రాష్ట్రంలో మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ
- స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.64.81 కోట్లు  చెక్కులు పంపిణీ
- విద్య, వైద్యం, సామాజిక భద్రత, మహిళా సాధికారతే  ప్రభుత్వ లక్ష్యం
- డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు మహిళా సంఘాలకు రాయితీ రుణాలు
- అందోల్‌లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (జనం సాక్షి)** మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ. 6680 కోట్ల లబ్ధి పొందినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి  దామోదర రాజ నర్సింహ తెలిపారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజ కవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దా మోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహా యక సంఘాల మహిళలను ఉద్దేశించి మం త్రి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మిగతా 9లో..

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

◆ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

◆ ఫెర్టిలైజర్ షాపులలో అధికారుల విస్తృత తనిఖీలు



**వీపనగండ్ల, జులై 23 (జనం సాక్షి)** యూరియాను డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే, నకిలీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని పూర్ణ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మిగతా 6లో..



### జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జోగులాంబ జోన్ డి.ఐ.జి  ఎల్. ఎస్. చౌహాన్

**గద్వాల నడిగడ్డ,జూలై 23 (జనం సాక్షి)** వర్షాల దృష్ట్యా ఎలాంటి విపత్తు ఎదురైనా ప్రజలు ప్రమాదలకు గురి కాకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని జోగులాంబ జోన్ డి. ఐ.జిఎల్.ఎస్. చౌహాన్ అన్నారు. బుధ వారం డి.ఐ.జి.  జోగులాంబ గద్వాల ఎస్పీ టి. శ్రీనివాస రావు, వనపర్తి ఎస్పీ రావుల గిరిదర్ తో కలిసి జూరాల ప్రాజెక్టు ను సందర్శించి కృష్ణ నదికి కర్ణాటక రాష్ట్రం నుండి వస్తున్న వరద ప్రవాహంను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ కృష్ణ నదికి వచ్చే వరదల వల్లగాని, వర్షాల వల్లగాని ప్రజలకు ఎలాంటి విపత్తు ఎదురైనా తక్షణమే పోలీస్ శాఖ స్పందించి తగు చర్యలు చేపట్టెందుకు సిద్ధంగా ఉందని,

## వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంతాలను, జలశయాలను చూడడానికి వెళ్లకూడదు
- సింగూర్ ప్రాజెక్టును సందర్శించిన ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (జనం సాక్షి)** రెండు రోజులుగా  కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి పరతోష్ పంకజ్ సూచించారు. బుధవారం సంగారెడ్డి జిల్లాసింగూర్ ప్రాజెక్టును ఎస్పీ సందర్శించారు. ప్రాజెక్టుకు వచ్చే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, ప్రస్తుత నీటి మట్టం వివరాలు, ప్రమాద కారణాల దృష్ట్యా భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుండపోతలా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని అన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదిం



చవలసిందిగా సూచించారు.  జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సమర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు. సందర్శనలో ఎస్పీ గారి వెంబడి ఇరిగేషన్ ఎఇ, పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ తదితరులు ఉన్నారు.



## తూప్రాన్ రీజనల్ రీజినల్ పాస్టర్స్ ఫెలోషిప్ తూప్రాన్ అధ్యక్షులుగా తిమోతి

**తూప్రాన్ జూలై 23 (జనం సాక్షి):** రీజినల్ పాస్టర్స్ ఫెలోషిప్, తూప్రాన్ ఆధ్వర్యంలో అధ్యక్షుని ఎన్నికలు పాస్టర్ పిట్ట న్యూటన్ మోజెస్ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిపారు. తూప్రాన్, పరిసర ప్రాంతాల గ్రామాల పాస్టర్స్ పాల్గొన్నారు. తూప్రాన్ రీజనల్ పాస్టర్స్ ఫెల్లోషిప్ నూతన అధ్యక్షునిగా పాస్టర తిమోతి ఎన్నికైనట్టు ఎన్నికల నిర్వహకులు కడిమి మోజెస్ సాల్మన్ రాజులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన కొత్త అధ్యక్షునికి, పాస్టర్ పిట్ట న్యూటన్ మోజెస్ కూడా పాలుబొంది నూతన అధ్యక్షునికి అభినందనలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు అండగా డిఎన్అర్



**ఊర్కొండ జులై 23, (జనం సాక్షి)**
మండలంలోని పలుగ్రామాల్లో పేద బడుగు బలహనవర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నేనున్నా అని భరోసా కల్పిస్తూ ఆర్థిక సహాయం చేస్తున్నారు. మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి.మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ వలియోద్దీన్, ఇమామ్ గుజ్జుల ఇరువురు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్అర్ ) మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి తక్షణ ఆర్థిక సహాయంగా 5000 రూపాయల చొప్పున ఇరువురి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా అందజేశారు. కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, పరమేష్, వెంకటేష్, వసీం, సాయికృష్ణ, గణేష్, హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ చంద్రశేఖర్, బాలగంగాధర్ తిలక్ జయంతి

**మక్తల్, జూలై 23 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలోని నారాయణపేట రోడ్డులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాలగంగాధర్ తిలక్ ఆజాద్ చంద్రశేఖర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్రం నా జన్మ హక్కు అని నినాదించి స్వాతంత్ర ఉద్యమం కోసం నిరంతరం పరితపించిన దేశ నాయకులను స్మరించుకోవాలని అన్నారు అదేవిధంగా నారాయణపేట రోడ్డు నుండి నారాయణపేట జిల్లా రోడ్డును బాల గంగాధర్ తిలక్ తిలక్ మార్గ్ గా నామకరణం చేస్తున్న మా అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, బజరంగ్దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ మూర్తి, శివ, అనిల్, పరశురాం, అక్షయ్, నాగరాజ్, మని కంఠ, ఆనంద్, బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ





**వీపనగండ్ల, జులై 24 ( జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థికంగా సహాయపడుతుందని అన్నారు. బొయ్య నాగేష్ 54000/-ఆవుల మన్యం 45 000/-ఎత్తం మౌనిక 44 000/-దయ్యపు చిన్నయ్య7500/- చెక్కులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. రవీందర్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, వెంకటయ్య, గోపి,కావలి మహేష్, సంఘం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్**

**తూప్రాన్ జూలై 23 (జనం సాక్షి):**
అనారోగ్యంత ఆసుపత్రిలో పాలై నా వారికి కి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమని కాళ్లకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎల్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ తెలిపారు. కాలకల్ గ్రామానికి చెందిన నేతి కుంట లక్ష్మణ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 26500 చెక్కు అందజేసిన సందర్భంగా మాట్లాడారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ ఎల్ శ్రీనివాస్ గౌడ్ గ్రామ అధ్యక్షుడు కొత్త కాపుశ్రీనివాస్ ముదిరాజ్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ సీనియర్ నాయకులు వీరబోయిన గోపాల్ ముదిరాజ్ మాదం శెట్టి వెంకటేష్ గుప్తా అచ్చగోని ప్రభాకర్ గౌడ్ వీరబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ వాడకంపై విజిలెన్స్ కొరడా

**- తనిఖీలో పాల్గొన్న డి ఈ కామేశ్వరరావు**

**ఊర్కొండ జులై 23 (జనం సాక్షి)**
ఉర్కొండ మండలంలో అక్రమంగా విద్యుత్‌ను విని యోగిస్తున్న వారిపై విజిలెన్స్ విద్యుత్ అధికారులు కొరడా ఝుళిపించారు. అక్రమంగా విద్యుత్ వాడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ డిఈ కామేశ్వరరావు తెలిపారు. బుధవారం రోజు నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల కేంద్రంతో పాటు ఊర్కొండపేట శివారులోని గుట్టలపై డిఈ పాటు కల్వకుర్తి విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య ఆక స్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు రాతి కడిలను కట్ చేస్తున్న యంత్రాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఊర్కొండ పేట శివారులోని గుట్టలపై విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తూ రాతి కడిలను కోయుటకు వాడుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా చాలా దూరం నుండి విద్యుత్ తీగలను తీసుకురావడం



వల్ల గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతు ందని, ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటు న్నాయని, అధిక లోడుతో విద్యుత్ అంతరాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు సైతం కాలిపోతున్నాయని అన్నారు. గుట్టలపై ఎవరైనా అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య, ఏఈ సాయన్న గౌడ్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## గుడిగానిపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**ఊర్కొండ జులై 23, (జనం సాక్షి)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరగ డంతో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మం డలంలోని గుడిగానిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్యను సస్పెండ్ చేసినట్లు ఎంపిడివో కృష్ణయ్య తెలిపారు. గుడిగానిపల్లి గ్రామ నివాసి వడ్ల కృష్ణవేణి పాత బేస్ మెంట్ పై పంచాయతీ కార్యదర్శి ఫోటో క్యాప్చర్ చేయడం జరిగిందని, గుర్తించిన ఏఐ టెక్నాలజీ ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారని ఎంపిడివో పేర్కొన్నారు.

## ఈ-పంచాయతీ ఆపరేటర్ల వేతనాలు చెల్లించాలని వినతి

**- విధులను బహిష్కరిస్తున్నట్లు వెల్లడి**

**ఝరాసంగం, జూలై 23(జనం సాక్షి):**
గత మూడు నెలలుగా (ఏప్రిల్, మే, జూన్) పెండింగ్‌లో ఉన్న ఈ పంచాయతీ కంప్యూ టర్ ఆపరేటర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని బుధవారం ఈ పంచాయతీ ఆపరేటర్లు ఎంపీ డీవో మంజులకు వినతి పత్రం అందించారు. గత పది సంవత్సరాల నుండి ఈ పంచా యతీ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత గాని, ప్రభు త్వం ఎలాంటి సౌకర్యాలు తమకు కల్పిం చడం లేదన్నారు. అందుకని మా చిరు ఉద్యో గుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని 2015 సం. నుండి విధులు నిర్వహిస్తున్న మాకు హెచ్‌ఆర్ పాలసీలోకి తీసుకుని ఆదు కోవాలన్నారు. మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మా రిందని అందుకని విధులను బహిష్కరి స్తున్నట్లు వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం అంది ంచిన వారిలో వీరన్న, జగదీశ్వర్, జర్నాజీ తదితరులు ఉన్నారు.



## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**మక్తల్, జూలై 23 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల వారిగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర వివరాలకు కళాశాలల సంప్రదించాలని సూచించారు.

### అతిథి ఉపాధ్యాయ అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం


**కృష్ణ, జులై 23 (జనం సాక్షి):**
కృష్ణ మండల పరిధిలోని హిందూ పూర్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శాలిని




బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో బోటనీ బోధించేందుకు బి.ఎడ్ సంబంధింత సబ్జెక్టులో పీజీ పాఠశాల స్థాయిలో తెలుగు బోధించేందుకు ఎం.ఎ తెలుగు బి.ఎడ్. అదేవిధంగా పీఈటి అర్హత బి.పిఎడ్ అర్హత గల జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు కస్తూర్బా గాంధీ పాఠశాల హిందూపూర్‌లో దరఖాస్తులను ఈ నెల 26 వరకు సమర్పించాలని సూచించారు.

# ఉచిత విద్యకు నోచుకుని డీఈవో సర్క్యులర్

**గద్వాల నడిగడ్డ,జులై 23 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో కొన్ని ప్రైవేటు స్కూల్ యజమానులకు అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టు పిల్లలకు ఒకరికి ఉచితంగా, మరొకరికి 50% రాయితీ ఇవ్వాలని డీఈవో ఇచ్చిన సర్క్యులర్ను వారు ఖాతరు చేయడం లేదని జిల్లాలోని జర్నలిస్టుల ఆరోపిస్తున్నారు. జిల్లాలోని ఎర్రవల్లిలో ఉన్న ఏకశిల ఇంటర్నేషనల్ స్కూల్లో టీవీస్ 9 డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్ విజయ భాస్కర్ కుమారుడు జి. గణేష్ ఆ స్కూల్లో మూడవ తరగతిలో చేరాడని , అక్రిడేషన్ ను, డిఇఓ ఇచ్చిన సర్కులర్ ను జత చేసి స్కూల్లో ఇవ్వగా అందుకు స్పందించిన ప్రిన్సిపాల్ తమకి ఇలాంటి సర్కులర్లు చెల్లవని ఫీజులు కట్టాల్సిందేనని తెగేసి చెప్పడంతో విజయ భాస్కర్ డీఈవోతో సంప్రదించగా ఎర్రవల్లి ఎంఈఓ తో మాట్లాడి మీకు పని అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చినట్లు విజయ భాస్కర్ తెలిపారు. జిల్లాలో ప్రైవేటు స్కూల్ యజమానులకు ఇచ్చిన సర్కులర్‌ను స్కూల్ యజమానులు గౌరవించాలని గతంలో ఇదే విషయంలో డిఈఓ అబ్దుల్ ఘని జనం సాక్షితో మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రైవేటు స్కూల్ యజమానులు జర్నలిస్టు పిల్లలకు రాయితీతో కూడిన విద్యను అందించకపోతే వారుపై మా దృష్టి కూడా మరల్చి వస్తుందని ఒక జిల్లా స్థాయి అధికారి ఇచ్చిన సర్కులర్‌కు విలువ లేకపోతే చట్టం తన పని తాను చేసుకోబోతుందని ఎవరైనా జర్నలిస్టు పిల్లలకు రాయితీ ఇవ్వకపోతే తనను నేరుగా కలవాలని తమ సమస్యను తీరుస్తామని గతంలోనే జనం సాక్షితో అన్నారని ఈ విషయాన్ని డీఈఓ కి గుర్తు చేయడానికి ఫోన్ చేస్తే ఆయన లిఫ్ట్ చెయ్యలేదు. అందుకుగాను ఎవరైనా సరే అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టు పిల్లలకు రాయితీ ఇవ్వకపోతే డీఈఓతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు.


PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER(FAC): JOGULAMBA GADWAL

Date: 17.06.2025

Rc.No.A1/469/2023-24

Sub: School Education- Jogulamba Gadwal- Representation of the Journalist Association Jogulamba Gadwal district for providing of free concession in private schools to those who are having accreditation card- Reg.

Ref: Representation of Jogulamba gadwal district Journalist association date:17.06.2025

***

In the reference read above, the Jogulamba Gadwal Journalist Association has represented that, their children's are studying in private schools in various schools and requested the District Educational Officer, Jogulamba Gadwal to provide free education to the Journalist children for the academic year 2025-26.

Keeping in view of the above, basing on representation it is decided to provide total free Education to one child and 50% fee concession to the second child with coordination of the private school Managements.

Hence, all the correspondents in the Jogulamba Gadwal district are requested to provide free education to the Journalist children those who are having accreditation cards issued by the Hon'ble Collector, Jogulamba Gadwal district for the year 2025-26

The receipt of these proceedings should be acknowledged.

Dist. Educational Officer(FAC)
Jogulamba Gadwal

To
The Individuals.
The Correspondents of Private Schools in the district.
Copy to all the Mandal Educational Officers in the district.

## డిప్యూటేషన్లు రద్దు చేసి కొత్త ఉపాధ్యాయులను నియమించండి : సిపిఎం



**వీపనగండ్ల, జులై 24 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల, సాంఘిక శాస్త్ర పాఠ్యాంశాలను బోధిస్తున్న ఉపాధ్యా యులను డిప్యూటీషన్ ద్వారా పంపించడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని సిపిఎం నాయకులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతిపత్రం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఆదర్శ సురభిని సిపిఎం గ్రామ,మండల నాయకులు కలిసి పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత ఉన్నదని,ప్రస్తుతం ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ద్వారా బదిలీ చేయడం వలన విద్యార్థులు విద్యా సంవత్సరం తీవ్రంగా నష్టపోతున్నారని వారి స్థానంలో కొత్త ఉపాధ్యాయులను నియమించాలని లేకపోతే ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దుచేసి వెంటనే యధా స్థానంలో నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. పేద,మధ్యతరగతి తల్లిదండ్రులు తమకు ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వం పైన నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలో చదివిపిస్తే ఉపాధ్యాయులు కొరత ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లుగా అన్నారు. సిపిఎం గ్రామ నాయకులు జక్కుల ఆశన్న, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, వెంకటేష్ గౌడ్, మిద్దె శ్రీను, రఘు తదితరులు కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు.

## అమీన్పూర్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి



**అమీన్పూర్, జూలై 23(జనం సాక్షి)**
జాతీయ రహదారి నుంచి అమీన్పూర్ వరకు నిర్మించే రోడ్డు పనులను వేగవంతం చేయాలని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నెల రోజులు అయినప్పటికీ పనులు జరగడం లేదన్నారు. అమీన్పూర్‌లో నివాసం ఉంటున్న ప్రజలకు ఈ రోడ్డు ఎంతో ముఖ్యమైనది అన్నారు. అందుకే ప్రభుత్వం ఈ రోడ్డు పనులను వేగవంతం చేయాలని కోరుతున్నామన్నారు. వినతి పత్రం ఇవ్వడంతో స్పందించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిలిచి రోడ్డు పనులు ఎందుకు జరగడం లేదని తెలుసుకున్నారు. వెంటనే అధికారులతో చర్చించి రోడ్డు పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారును కలిసిన వారిలో అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు రాంబాబు, రాజశేఖర్ రెడ్డి, సంతోష్, కిరణ్ ఉన్నారు.

## రాయికోడ్ ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు స్వీకరణ




**రాయికోడ్,జులై 23 (జనం సాక్షి)**
రాయికోడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ ను నియమిస్తూ జిల్లా ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం రాయికోడ్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఎస్సైగా పని చేసిన నారాయణను జరాసంఘం ఎస్సై 2 గా బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నూతన ఎస్సై నరేష్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రమాదకరంగా కల్వర్టు..

### పట్టించుకోని అధికారులు



**సదాశివపేట జూలై 23(జనం సాక్షి) :**
రోడ్డుపైన కల్వట్టు కుంగిపోయి పెద్ద గుంతగా ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిన అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే సదాశివపేట పట్టణంలోని 19వ వార్డు సుభాష్ రోడ్డు వెళ్లే మార్గంలో రహదారి ప్రమాదకరంగా మారింది. మార్గంలోని కల్వర్టు సగం కూలింది. అధికారులు ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టు కూలడంతో కల్వర్టు కింద నుంచి నాలా ద్వారా వెళ్లే మురికి నీరు పేరుకుపోవడంతో దుర్గంధం వస్తుందని స్థానికులు ఆరోప ి స్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సత్వరమే కల్వర్టు నిర్మాణం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన బొజ్జ అమరేందర్ రెడ్డి

**ఉప్పునుంతల :** ఏఐసీసీ కార్యదర్శి డిప్యూటీ చైర్మన్, ఎన్ఆర్ఐ సర్వీసెస్ కర్ణాటక ప్రభుత్వ డాక్టర్ ఆరతి కృష్ణ టీపీసీసీ ఎన్నారై సెల్ అడ్వైసర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొజ్జ అమరేందర్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎన్నారై సర్వీసెస్ కర్ణాటక ప్రభుత్వ ఎఐసిసి కార్యదర్శి మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని వారు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తాసిల్దార్ నరేష్



**రాయికోడు,జులై 23,(జనం సాక్షి)**
రాయికోడ్ మండల నూతన డిప్యూటీ తాసిల్దారుగా నియమితులైన నరేష్ బుధవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న భూ సమస్యలు రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఆశాజ్యోతి పలువురు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూల మలుపు ప్రమాదానికి పిలుపులు



**మొగుడంపల్లి, జులై 23 (జనం సాక్షి):**
మండల కేంద్రంలోని రోడ్డు మూలమలుపు వద్ద రోడ్డు గుంతలుగా మరి అద్వానంగా తయారయింది. ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని వాహనదారులు వాపోయారు. వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వాహనాలు వేగంగా వస్తే అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు గుంతలను పూడ్చి సూచిక బోర్డ్ ను అమర్చాలని ఇలా చేయడం వల్ల కొద్ది మేరకు ప్రమాదాలు తగ్గించవచ్చని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

## పెట్రోల్ బంక్‌లలో తనిఖీలు

**కృష్ణ, జులై 23 (జనం సాక్షి):** కృష్ణ మండల పరిధిలోని పెట్రోల్ బంక్‌లను బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సైలు ఎస్ఎమ్ నవిద్, ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్,డీజిల్ అందజేయాలని సూచించారు. బంకుల్లో అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.





## జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్. ఎస్. చౌహాన్

కర్ణాటక రాష్ట్రం నుండి వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నప్పుడు వనపర్తి జిల్లాలో 6 గ్రామాలు,జోగులాంబ గద్వాల జిల్లాలో 6 గ్రామాలు ఎక్కువగా ప్రభావం అయ్యే ప్రమాదం ఉందని ఆయా గ్రామాలలో అధికారులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వరదలు,వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు పోలీస్ శాఖ వారు ఇతర శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండేలా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినట్లు డి.ఐ.జి తెలిపారు. జూరాల ప్రాజెక్టు సందర్శన అనంతరం డి. ఐ.జి జిల్లా పోలీస్ కార్యాలయన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గద్వాల డి.ఎస్పీ వై. మొగిలయ్య, వనపర్తి డి.ఎస్పీ జె. వెంకటేశ్వర్లు,గద్వాల, అలంపూర్ సిఐలు టంగుటూరి శ్రీను,రవి బాబు,వనపర్తి సి ఐ రామ్ బాబు,దరూర్,ఆత్మకూర్ ఎస్సైలు పాల్గొన్నారు.

## కేతకి హుండీ ఆదాయం రూ.28.79 లక్షలు



**ఝరాసంగం, జూలై 23 (జనం సాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు కానుకల రూపంలో స్వామివారి హుండీలో గత 65 రోజులుగా వేసిన కానుకలను లెక్కించగా రూ.28,79,750 వచ్చినట్లు ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప పేర్కొన్నారు. ధర్మకర్తలు మల్లయ్య స్వామి, నవాజ్ రెడ్డి,శివకుమార్, మల్లికార్జున్, శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి కామారెడ్డి జిల్లా, శ్రీ భ్రమరాంబిక సేవ సమితి జహీరాబాద్,అర్చకులు,సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా గోరింటాకు సంబరాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక గోరింటాకు సంబరాలు అని ఆషాడ మాసంలో మహిళల్లో ఆత్మీయత అనురాగం పెంపొదింపజేసి ఒకరికొకరు తమచే తులకుగోరింటాకు పెట్టుకొనే అట పాటలతో జరుపుకునే సంబరమే సంబరమె గోరింటాకు సంబరమని ఎమ్మెల్యే లయన్ డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసంను పురస్కరించుకొని ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మెహందీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్బంగా మహిళలు నిర్వహించిన గౌరి మాతపూజ తంబో లఅటలు పలువురుని అలరింపజేశాయి. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ మహిళలనంత ఎకంచేసి గోరింటాకు సంబరాలు నిర్వహించి నందుకు ఆమెను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.



# 25న వర్క్‌షాప్

## కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)** :పెన్షన్లు,జీపీఎఫ్, పెన్షన్ అదాలత్‌పై జిల్లా స్థాయి వర్క్‌షాప్ ఈ నెల 25 ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల వరకు సమీకృత మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాల యాల సముదాయాలలో నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, జిల్లా స్థాయి పెన్షన్ కమిటీల ద్వారా పెండింగ్ పెన్షన్ కేసులను త్వరితగతిన పరిష్కరించ డానికి వీలుగా, జిల్లా కలెక్టర్ సమన్వయంతో ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయంలో సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదిం చిందని తెలియజేశారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఉత్తర్వులో శాఖాపరమైన అధికారుల స్పందన లేకపోవ డం లేదా నిష్క్రియాత్మకత కారణంగా ఏర్పడిన దీర్ఘకాలిక పెన్షన్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించినట్లు సమాచారం. పెన్షనర్ల ఫిర్యాదులను పరిష్కరించడం, ప్రతిపా దనలను వెంటనే సమర్పించ డంలో శాఖాపరమైన అధికారులకు మార్గనిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. పరిష్కార ప్రక్రియ ను వేగవంతం చేయడం, పెన్షన్ సంబంధిత వ్యాజ్యాలను తగ్గించడం దీని లక్ష్య మని చెప్పారు. దీనికి సంబంధించి తగిన పత్రికా మార్గాల ద్వారా ఈ కార్యక్ర మానికి విస్తృత ప్రచారం కల్పించాలని నారాయణపేట జిల్లా ప్రజా సంబంధాల అధికారిని ఆదేశించారు. పైన పేర్కొన్న విషయంలో ఏదైనా అలసత్వం ఉంటే దానిని తీవ్రంగా పరిగణిస్తామని నారాయణపేట జిల్లాలోని అన్ని జిల్లా అధికారులకు సూచించారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడిగా డి. మాధవరావు



**వీపనగండ్ల, జులై 24 (జనం సాక్షి)**
వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) తృతీయ జిల్లా మహాసభలో డి.మాధవరావు (జనం సాక్షి పత్రిక) జిల్లా బ్యూరో జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిజం వృత్తి ఫోర్త్ ఎస్టేట్‌గా పని చేయాలని, విలేకరులు నీతి నిజాయితీగా పని చేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. విలేకరుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంక్షేమ పథకాలు అమలు కోసం కృషి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో చర్చిస్తానని అన్నారు. విలేకరుల కోసం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం హెల్త్ కార్డు ఇచ్చే విధంగా, కార్పొరేట్ పాఠశాలలో విలేకరుల పిల్లలకు విద్య అందించడం కోసం ఫీజు రాయితీ కోసం కృషి చేస్తానని అన్నారు. విలేకరుల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

## విజ్ఞాన పీఠానికి రూ. 25 వేల వితరణ



**గద్వాల నడిగడ్డ,జులై 23(జనం సాక్షి)**
ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు పట్టణంలో జిపిఆర్ నగర్‌లో ఏర్పాటుచేసిన విజ్ఞాన పీఠం అరక్షిత శిశు మందిరానికి రూ.25 వేల విరాళాన్ని దాతలు రేణుకాదేవి, రాంభూపాల్ రెడ్డి అందజేశారు. గత సంవత్సరం కూడా 30 వేల రూపాయలను అందించినట్టు వారు తెలిపారు. వీరు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన వీరి కుమార్తె లావణ్య రెడ్డి యుఎస్‌లో ఉంటుంది. ఆమె జన్మదిన సందర్భంగా బుధవారం ఈ మేరకు శిశు మందిరానికి అందజేయడం జరిగిందనీ, విజ్ఞాన పీఠంలో అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విజ్ఞాన పీఠంను నడపడానికి గాను దాతల నుండి విరాళాల సేకరించి నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావణ్య తండ్రి రాంభూపాల్ రెడ్డి,తల్లి రేణుకా దేవి,అన్న అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## హద్దునూర్ ఎస్సైగా డి.సుజిత్




**న్యాల్ కల్, జూలై 23, (జనం సాక్షి) :** జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు న్యాల్ కల్ మండలం, హద్దునూర్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా డి.సుజిత్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాత్రి హద్దునూర్ ఎస్సైగా బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రైనీ ఎస్సైగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేకెన్సీ ఫర్ రిజర్వ్ (వీఆర్) గా విధులు నిర్వహిస్తున్న సుజిత్ తాజాగా తొలిసారి హద్దునూర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా నియమితులయ్యారు. తొలిసారి పూర్తిస్థాయి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు హద్దునూర్ ఎస్సైగా విధులు నిర్వహించిన చెల్లా రాజశేఖర్ సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

## చాలీచాలని జీతాలతో పంచాయితీ రాజ్ ఆపరేటర్ల అవస్థలు

### - వచ్చే జీవితంలోనే కోతలు



**వెల్దండ జులై 23 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని పంచాయతీ రాజ్ వ్యవస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నటువంటి ఒక్కొక్క సిబ్బందికి జీవోల ప్రకారం ప్రతినెల 22750 రూపాయల జీతాలు విచించవలసి ఉన్న తరుణంలో పెండింగ్ జీతాలు చెల్లించే సమయంలో 19500 మాత్రమే చెల్లించడం జరిగిందని కంప్యూటర్ ఆపరేటర్లు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రతినెల రూ.3250 నష్టపోయామని తెలియజేశారు. కావున వేతన సవరణని జరిపి ఏప్రిల్, మే, జూన్, పెండింగ్ వేతనాలతో పాటు నవంబర్ నుండి ప్రతినెల నష్టపోయిన 3250 రూపాయల పూర్తి జీతాన్ని చెల్లించే ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్నటువంటి 92,351 ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వారి ఖాతాలో అమౌంట్ జమ చేసే విధంగా గ్రీన్ చానల్ ద్వారా ప్రతి నెలసరి వేతనం రూ.22750 చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించుటకు ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంచార్జి ఎంపీడీవో లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ ద్వారా రూ.47 కోట్ల రుణాలు

## బ్రాంచ్ మేనేజర్ మమత




రాయికోడు,జూలై 23,(జనం సాక్షి)

జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు రాయికోడు బ్రాంచ్ ద్వారా ఇంతవరకు లబ్ధిదారులకు 47 కోట్ల రూపాయలు రుణాన్ని అందించినట్లు బ్రాంచ్ మేనేజర్ మమత తెలిపారు. బుధవారం బ్యాంకు పరిధిలోని వివిధ గ్రామాల ఖాతాదారులు,డ్వాక్రా మహిళలతో ఆర్థిక అక్షరాస్యతపై సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాములుతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతవరకు తమ బ్యాంకు పరిధిలో 34 కోట్ల పంట రుణాలు రైతులకు అందించగా, డ్వాక్రా మహిళలకు రూ.8 కోట్ల రుణాలు అందజేశామన్నారు. బంగారు ఆవరణములపై ఐదు కోట్ల రుణాలు లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. ముందుగా బ్యాంకులో సేవింగ్స్ పొదుపు డిపాజిట్లు సేకరణపై అవగాహన కల్పించారు. తమ బ్యాంకులో లాకర్ల సౌకర్యం కూడా అందుబాటులో ఉందని వారు తెలిపారు. ఖాతాదారులకు ఫోన్ పే గూగుల్ పే యూపిఐ సౌకర్యాన్ని కూడా బ్యాంకు ఏర్పాటు చేసిందన్నారు. తమ బ్యాంకులో ఇతర బ్యాంకుల కన్నా డిపాజిట్లపై 0.65 శాతం అధిక వడ్డీ అందించనున్నట్లు చెప్పారు. ఎవరైనా నూతనంగా అకౌంట్ అవసరం ఉన్న లబ్దిదారులు బ్యాంకులో వెయ్యి రూపాయలు చెల్లించి నూతన అకౌంట్లు పొందాలన్నారు. 12 శాతం వడ్డీతో గ్రామీణ ప్రాంతంలో నిర్మించుకున్న వారికి గృహ రుణాలు అందిస్తామన్నారు. అర్హత గల వారికి 30 లక్షల వరకు ఎడ్యుకేషన్ లోన్ కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొని కొత్త రుణాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ పలువురు సిబ్బందితోపాటు సహకార సంఘాల సీఈవోలు మహబూబ్బాని విజయ్ కుమార్ ఐకెపి సీఏ నర్సింలు పలువురు ఖాతాదారులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు సంఘం స్వర్ణ మల్లికను ఆదర్శంగా తీసుకోవాలి

## - జిల్లా జడ్జి ప్రేమలత



గద్వాల నడిగడ్డ,జూలై 23 (జనం సాక్షి)

గట్టు సంఘం స్వర్ణ మల్లికను జూనియర్ న్యాయవాదుల అంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా జడ్జి ప్రేమలత సూచించారు. బుధవారం గద్వాల బార్ అసోసియేషన్‌లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సీనియర్ న్యాయవాది గట్టు సంఘం సురేష్ కుమార్తె గట్టు సంఘం స్వర్ణమల్లికను బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఘనంగా శాలువాలు పూలమాలతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రేమలత మాట్లాడుతూ గద్వాల బార్‌కు చెందిన సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ కుమార్తె స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం పట్ల అభినందించారు. జూనియర్ న్యాయవాదులు కూడా గట్టు సంఘం స్వర్ణ మల్లికను ఆదర్శంగా తీసుకొని జడ్జిలుగా ఎంపిక కావడానికి ప్రయత్నించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. నరసింహులు మాట్లాడుతూ నడిగడ్డ చరిత్రలో తొలి ఆడబిడ్డ గట్టు సంఘం స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. గద్వాల బార్ అసోసియేషన్ కి చెందిన సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ కుమార్తె గట్టు సంఘం స్వర్ణమల్లిక జడ్జిగా ఎంపిక కావడం గద్వాల బార్‌కు గర్వకారణం అన్నారు.

గట్టు సంఘం స్వర్ణ మల్లికకు బార్ అసోసియేషన్ సభ్యులు సంపూర్ణ హర్షాతిరేకాలతో అభినందించారు. నాన్న ప్రోత్సా హంతోనే జడ్జిగా ఎంపిక అవగలిగానని గట్టు సంఘం స్వర్ణ మల్లిక తెలిపారు. నా కలల సహకా రానికి నాన్న తోడ్పాటు ఎంతో ఉందన్నారు. అ మ్మానాన్నలతో పాటు సోదరుడు న్యాయవాది సంతోష్, యూకే( ఇంగ్లాండ్ )లో ఉన్న చెల్లి గట్టు సంగం శివ జ్యోతి ల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. జడ్జికి ఉండాల్సిన లక్షణాలు గౌరవం గురించి నాన్న నాకు తరచూ చెప్పేవాడని తెలిపారని, దీంతో జడ్జి కావాలని కోరిక నాలో బలంగా నాటుకుందని దాన్ని సాధించే దిశగా అడుగులకు ముందుకు వేస్తూ లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్ రవికుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి రవికుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి టి లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమ పూజిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఉదయ నాయక్, న్యాయవాదులు మనోహర్ ,ఇస్మాయిల్ మధుబాబు, రాధాకృష్ణారెడ్డి ,జై సింహా రెడ్డి ఖాజా మోహీనోద్దీన్, రఘురాం రెడ్డి, ఇస్మాయిల్, గంగాధర్, శ్రీకాంత్, సుధాకర్, ఆనంద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలి : జిల్లా ఎస్పీ




బిజినేపల్లి జూలై 23 జనం సాక్షి

గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ విద్యార్థులకు సూచించారు.

బుధవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న టువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని శ్రద్ధ వహించి బాగా చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన సూచించారు. విద్యా ర్థులు చెడు పైన శ్రద్ధ పెట్టకుండా మంచిపైన శ్రద్ధ పెట్టి ముందు భవిష్యత్తులో సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలన్న సంకల్పంతో ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు దేశానికి, రాష్ట్రానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఆయన కోరారు. ఈ వయసు చెడు పైన ఎక్కువ ప్రభావం చూపు తోందని ఈ సమయంలోనే దాన్ని అధిగమించి విద్యలో రాణించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఎస్సై వెంకటేష్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

## - అధికారులకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న అంతర్గ త రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారాయని వెంటనే మరమ్మతులు చేపట్టండని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో అధికా రులను కోరారు. పట్టణంలో అడుగుకో గుంత ఏర్పడి వర్షం నీరు నిలిచి ప్రజలు వాహన దారులు వెళ్ళడానికి నానాఅవస్థలుపడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలోని ప్రధాన రోడ్లు ఎస్పి కార్యాలయం నుంచి వీర సావర్కర్ చౌరస్తా అక్కడి నుంచి చిన్న పిల్లల ఆస్పత్రి,జిల్లా ఆస్పత్రి నుంచి పళ్ళా బ్రిడ్జి వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. అలాగే ప్రధా నమైన సరాఫ్ బజార్ నుంచి శివాజి నగర్ పళ్ల బ్రిడ్జి వరకు రోడ్డు అధ్వాన్నంగా మారి గుంతలు ఏర్పడి పజలు నానా అవస్థ లుపడుతున్నారన్నారు. బహార్ పేట, పళ్ల, సింగార్ బేస్,అశోక్ నగర్ శ్రీ నగర్ కాలని, పళ్ల,హరిజన వాడతో పాటు అన్ని వార్డుల్లో అంత ర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత పాలకు లు, అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వాన్నం గా తయారై మరమ్మతులకు నోచుకోక అవస్థలు పడా ల్సి వస్తోందనీ విమర్శించారు. వెంటనే మరమ్మతు లు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించాలి

## - ఎస్ఈకి బిజెపి నాయకుల వినతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మండలంలోని భైరం కొండ, జిలాల్పూర్, ఎక్లాస్పూర్ గ్రామాల్లో గత 6 నెలల నుంచి ఏర్పడిన విద్యుత్ సరఫరా సమస్య పరిష్కరించాలని బుధవారం జిల్లా విద్యుత్ అధికారి ఎస్ ఈ నికలిసి బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. వెంటనే సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ప్రారంభించిన సబ్ స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించి కరెంటు సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు సాయిబన్న, రామకృష్ణ, శివప్ప, గ్రామ నాయకులుప్రహ్లాద్,భీమేశ్,పికిలి బీంశప్ప, చంద్రప్ప,కిష్టప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఏది..?





భూత్పూర్ జూలై23(జనంసాక్షి):

వ్యాధుల కాలం పరిసరాల పరిశుభ్రతే ప్రధానం అంటున్న ప్రభుత్వం..సర్కారు బడులను మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో పారిశు ధ్యం పడకేసింది.పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుభ్రత లోపించిందని పరిసరాలను చూస్తేఅర్థమవుతుంది.పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి..ప్రహరీ గోడ లోపల నే చెత్తాచెదారం నిండి ఉంది. దంపు యార్డు ని తలపించేలా మిగిలిన అన్నం, చెత్తాచెదారం మొదలగునవి విసిరి వేశారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఉధృతంగా పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠాలు చెప్పే టీచర్లు తమ పాఠశాల ప్రహరీ లోపల పరిశుభ్రతను మరిచారా ??అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి .వందల మంది విద్యార్థులు చదువుకునే ఈ స్కూల్లో విచిత్రంగా అపరిశుభ్రత తాండవిస్తుంది. పరిసరాల పరిశుభ్రత గురించి చెప్పే టీచర్లు తమ స్కూల్ పరిసరాలను శుభ్రపరుచుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఝరాసంగం నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్



ఝరాసంగం, జూలై 23(జనం సాక్షి):

ఝరాసంగం మండల నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ పాటిల్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఈయన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వీఆర్ గా విధులు నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై నరేష్ బదిలీపై కోహిర్ మండలానికి వెళ్లారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు, ఎరువులు తీసుకున్న తర్వాత రసీదు కచ్చితంగా తీసుకో వాలని సలహా ఇచ్చారు. పంటలకు వచ్చే తెగు ళ్ళకు అనుకూలంగా నాణ్యమైన ఎరువులను ఫర్టి లైజర్ దుకాణాల యజమానులు అందించాలని అన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో పంటల సంరక్షణ కోసం రైతులకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలని అన్నారు. ఎరువుల దుకాణాన్ని పరిశీలించడంలో కలెక్టర్ తో పాటు మండల వ్యవసాయ అధికారి డాక్టర్ ఉన్నారు.

## యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**- మెదక్ ఆర్డీవో రమాదేవి**





**మెదక్, జులై 23 (జనం సాక్షి):** జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఫర్టిలైజర్ షాపును ఆకస్మికంగా ఆర్డీవో సందర్శించారు. షాప్ ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డును ముందుగా పరిశీలించి ఆ తర్వాత ఇప్పటివరకు ఎంత మంది రైతులకు యూరియా అమ్మారు? ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారని షాప్ యాజమాన్యంని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాంలో ఉన్న స్థాక్‌ని ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదని అనవసరం గా కొరత సృష్టి స్తే ఉపేక్షించేది లేదన్నారు. పక్కాగా అమ్మకాలు జరగాలని ఏ రైతుకు ఎంత అమ్ముతు న్నారో వారి ఫోన్ నెంబర్ తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, ఇతర పోలీసు అధికారులు, అగ్రికల్చర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులు ఆకస్మిక తనిఖీ

**- గోపాల్ పేట మండల వ్యవసాయ విస్తరణాధికారిని కరుణశ్రీ**



**రేవల్లి, జూలై 23 (జనంసాక్షి) :** గోపాల్ పేట, ఏదుల మండలాలలోని బుద్దారం గ్రామంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రాలలో, అదేవిధంగా ఎదుట్లలో రెడ్డి ఫెర్టిలైజర్ షాపు, ఏదుల మండల కేంద్రంలోని, రెడ్డి ఫెర్టిలైజర్ అండ్ సీడ్స్ షాపు నందు వ్యవసాయ సహాయ సంచాలకులు తనిఖీ చేశారు. ఫెర్టిలైజర్ లైసెన్స్, ఫెర్టిలైజర్ రిజిస్టర్ మెయింటేన్ చేయాలన్నారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారిని కరుణ శ్రీ, ఏఈఓ నాగరాజు పాల్గొన్నారు.

## అవసరమైన యూరియా ఉంది.. ఆందోళన వద్దు

**- బిఏఓ సుదర్శన్ గౌడ్**



**మాగనూర్(జనం సాక్షి):** రైతులకు అవసరమైన మేరకు యూరియా ఉందని ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఆయన రైతులకు యూరియా టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడద్దని యూరియా కొరతలేదని రైతులకు సూచించారు. రైతులు మొదటి విడత అవసరమేరకు యూరియా బస్తాలు తీసుకెళ్లాలని సూచించారు. అగ్రోస్ యజమాని మహేష్ యాదవ్ ఆనంద్ యాదవ్ ఉన్నారు.

## రైతుల సంక్షేమ కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

**- నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి**




**శివ్వంపేట జూలై 23 జనంసాక్షి :**
తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వాటి అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నర్సాపూర్ ఏడిఏ సంధ్యారాణి, ఎంఏవో లావణ్య, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిల్వ ఉన్న ఎరువుల బస్తాలను, రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న వెంకటేశ్వర రైతు సేవ కేంద్రాన్ని కూడా సందర్శించి, తనిఖీ చేసి రైతులకు అందిస్తున్న సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ హెచ్చరించారు. నర్సాపూర్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని అన్ని కేంద్రాలలో యూరియాతోపాటు, ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల దుకాణదారుల నుండి గాని, ప్రభుత్వ వ్యవసాయ సహకార సంఘం గోదాముల నుండి గాని ఎలాంటి ఫిర్యాదులు రావద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు రాజు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అందుబాటులో ఉండి వారికి అవసరమయ్యే ఎరువులు సకాలంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంట నర్సాపూర్ ఏడీఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిషన్ తదితరులు ఉన్నారు.



## స్టాక్ వివరాలు కచ్చితంగా రిజిస్టర్లో నమోదు చేయాలి

**- సింగల్ విండో గోదామును పరిశీలించిన కలెక్టర్**



**మల్దకల్ జూలై 23 (జనంసాక్షి)**
రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా, ఎరువులు ఇబ్బంది కలగకుండా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గోదాంలోని స్టాక్ పరిశీలించి నిల్వల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,నాణ్యతలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ ఈ-పాస్ యంత్రములో నమోదు ప్రక్రియను పరిశీలించి వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్ల వద్ద రైతులు అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత తలచకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మల్దకల్ కేంద్రంలోని పలు విత్తనాలు,ఎరువుల దుకాణాల్లో స్టాక్, బిల్లులు,లైసెన్సులు,నిబంధనల ప్రకారం నమోదులు తదితర అంశాలను పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులే కాక డీలర్లపై కూడా ఉందని తెలిపారు. ఎరువుల స్టాక్ వివరాలు బోర్డుపై స్పష్టంగా ప్రతిరోజూ ప్రదర్శించాలనీ అన్నారు. స్టాక్ బోర్డులోని సమాచారం నిజమైన నిల్వలకు సరిపోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని స్టాక్ వివరాలు కచ్చితంగా రిజిస్ట్రార్ లో నమోదు చేయాలని,ఎరువుల ధరలు నియమాలకులోబడే ఉండాలని అన్నారు. అన్ని విక్రయాలు ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా అమ్మకాలు చేయరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ ఝాన్సీరాణి, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు తిమ్మ రెడ్డి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, ఏ ఊరు రాజశేఖర్,అసిస్టెంట్ రిజిస్టర్ మహేష్,ఏఈఓ కిషోర్, రాహుల్ ,సంఘం సెక్రెటరీ కిరణ్ కుమార్ రెడ్డి రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు

**- తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మహమ్మద్ గౌస్**

**కొల్చారం, జూలై 23 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారం కొల్చారం పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. కొల్చారం మండలంలోని పోతాంశెట్టిపల్లి శ్రీ లక్ష్మి పౌల్ట్రీ ఫార్మ్ పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను సందర్శించారు. యూరియాను పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు.



# విద్యా సంస్థల బంద్ విజయవంతం








**మక్తల్, జూలై 23 (జనంసాక్షి)**
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపునిచ్చారు. మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల గడుస్తున్నా ఇప్పటికి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అన్నారు. విద్యాశాఖ మంత్రి లేకపో వడం వల్ల రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మొత్తం కూడా భ్రష్టు పట్టిపోయిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, మూత్రశాలలు బత్రూంలు అసంపూర్తిగా కట్టడం వల్ల అమ్మాయిలు అబ్బాయిలు అనేకరకాల ఇబ్బందులకు గురైతున్నారు. కాబట్టి వెంటనే పెండింగ్‌లో ఉన్నా భవనాలను పూర్తిచేయాలనీ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ 8000 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండడం వల్ల ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా జీవితలతో ఆడుకుంటున్నారు. ఫీజులు కడితేనే ఇస్తామని అనడం వల్ల స్కాలర్షిప్ల మీద ఆధారపడి చదువును కొనసాగిస్తున్న విద్యార్థులు అనేక మంది ఉన్నారు. కాబట్టి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ప్రీమియర్ విడుదల చేయాలని కోరారు.

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థుల కు అందుబాటులో ఉండేటట్టు చూడాలని అన్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన స్కూళ్లలో పేద విద్యార్థులు అధికంగా చదువును కొనసాగిస్తున్నారు. వాటికి ఇవ్వవలసిన స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం వల్ల ఆ విద్యార్థులంతా కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సెక్రటేరియట్ ముట్టడి కూడా సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు అజయ్, గణేష్, రాకేష్, అనూష, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో**

**ఉప్పునుంతల:** ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మగాని ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ మండల నేత చింతల నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాహసిల్దార్ విద్యారంగ సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఆకాష్, గణేష్, శివ, భవాని, రమ్య, అక్షిత, మధుప్రియ, కీర్తి, సింధు, కీర్తన అర్చన, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్‌లో బంద్ విజయవంతం

**మల్దకల్ జూలై 23(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారంవిద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, ఏఐఎస్ఎఫ్ఆర్గనైజింగ్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి, ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈఓ,డీఈవో పోస్టులను భర్తీ చేయాలనీ, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలనీ, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలనీ, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంతభవనాలను నిర్మించాలనీ,గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలనీ, బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిల ను తక్షణమే విడుదల చేయాలనీ, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలనీ, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రంగస్వామి,రాజు,రాజశేఖర్ తదితరులు పాలుగోన్నారు.

## చారకొండ పిడియస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో

**చారకొండ, జులై 23 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పిడియస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ బంద్ చేశారు. ఈ సందర్భంగా పోతిగంటి మహేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ స్కూల్లో ఫిజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో రమేష్, మున్నా, అంజి, జగదీష్ తదితరులు ఉన్నారు.

## బెజ్జంకి మండల కేంద్రంలో

**బెజ్జంకి,జూలై23,(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు విద్యాసంస్థలను బంద్ ను విజయవంతం చేశారు. అనంతరం దొంతరవేణి మహేష్ మాట్లాడారు. ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు రొడ్డ చరణ్,వెంకటేష్, సాయి,రాకేష్,హరీశ్ తదితరులు పాల్గొన్నారు.





## నీటి విడుదల చేయాలని వినతి

**పాపన్నపేట, 23 జూలై (జనంసాక్షి) :**



వరి పంటల సాగు కోసం ఎగువ సింగూరు ప్రాజెక్టు నుంచి వనదుర్గా (ఘణపురం) ప్రాజెక్టుకు నీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి బుధవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయకట్టు కింద ఉన్న రైతులు వరినాట్లు వేసుకోవడానికి 0.3 టీఎంసీలు చొప్పున దశలవారీగా విడుదల చేయాలని,ప్రస్తుతం ప్రాజెక్టులో 19 టిఎంసిల నీరు నిల్వ ఉన్న విషయాన్ని లేఖలో పేర్కొన్నారు. కాగా .. ఇదివరకే మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సింగూరు నీటి విడుదల కోసం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు, జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ ను సైతం కోరినట్లు ఆయన వెల్లడించారు.

## పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, ప్లేట్స్ పంపిణీ



**చేర్యాల (జనంసాక్షి) :** చేర్యాల మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట హైస్కూల్లో పాఠశాల విద్యార్థులకు మరికొండ వెంకటేష్ సాయి, సారిక కుమారుడు అయాన్ అభియాన్ ప్రథమ జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్స్, వాటర్ బాటిల్స్, పరీక్ష ప్యాడులు, పెన్నులను అందజేశారు. మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, పాఠశాల ఉపాధ్యాయులైన ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టి.వెంకటేశ్వర్లు, తులారి కనకయ్య, కే.వేణుగోపాల్, సి.అచ్యుతేందర్, టీ.తుకారం, ఎం.శ్రీనివాస్, ఈ. శ్యామల పాఠశాల విద్యార్థులు మరికొండ వెంకటేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేసిన నాగపూరి



**చేర్యాల జులై 23 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణ గీత కార్మిక సామాజిక వర్గ కుటుంబానికి చెందిన బూరగోని హరి కుమారుడు వెంకట్ మూత్ర నాళాల సంబంధిత సమస్యతో బాధపడుతుండగా,స్థానిక చేర్యాల కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి రూ.1,50,000 ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు పత్రాన్ని వారికుటుంబ సభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ (ఎల్ఓసి)ని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, నాగపురి కిరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

గార్లపల్లి బ్రిడ్జి కు రూ. 17.8 కోట్ల నిదులు మంజూరు

## మంత్రి దామోదర్‌కు సన్మానం

**సంగారెడ్డి, జులై 23( జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని గార్లపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం మునిపల్లి మండల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఆందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహ చొరవతో గార్లపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.17.8 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారు. ఈ సందర్భంగా బుధవారం రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మనిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నరసింహ గౌడ్, రుద్ర కృష్ణ, విజయ్ కుమార్, అంజిరెడ్డి, వెంకట్ రాములు, రహీం, రేగోటి నరేష్, నారాయణ యాదవ్, సంగమేశ్వర్, వీరన్న, రసూల్ పటేల్ మంత్రిని శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు.



# స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- టీఎస్ యుటిఎఫ్ డిమాండ్**

**చేర్యాల జులై 23 (జనంసాక్షి) :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి దశ కార్యక్రమంలో బుధవారం చేర్యాల మండల తాహశీల్దార్ కె.దిలీప్ నాయక్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రామిరెడ్డి, డిటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.కిష్టయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి జూలై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని, ఉద్యోగ విరమణ పొందిన, మెడికల్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ప్రకటించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని,317 జివో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న 5 డి ఏ లలో కనీసం 2 ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కొడిపల్లి ప్రశాంత్ కుమార్,



తలారి కనకయ్య, పిల్లి రాజు,కాసం ఉమారాణి,మంద శ్రీనివాస్ రెడ్డి, పాక చంద్రమౌళి, కాటం శ్రీనివాస్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి బంద్‌కు వ్యాపార వర్గాలు సహకరించాలి

**దూల్మిట్ట జేఏసీ నాయకుడు వలబోజు నరసింహాచారి**

**చేర్యాల జులై 23 (జనంసాక్షి) :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించడానికి జేఏసీ తలపెట్టిన ఈనెల 25న మండల కేంద్రాలలో జరిగే బంద్ కు వాణిజ్య సంస్థలు సహకరించాలని దూల్మిట్ట మండల జేఏసీ నాయకుడు వలబోజు నరసింహాచారి కోరారు. ఈ మేరకు బుధవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులకు కరపత్రాలు పంపిణీ చేసి సహకరించాలని కోరారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష రెవెన్యూ డివిజన్ అని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే 2026లో నియోజకవర్గాన్ని సాధించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. డివిజన్ సాధన ఉద్యమంలో 25న జరిగే బంధు కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## యువతలో సాంకేతిక నైపుణ్యాతో ఉపాధి అవకాశాలు



**- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23( జనం సాక్షి)**

బుధవారం కర్మ గారాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పనా శాఖ, ఐటిఐ ప్రిన్సిపల్స్, ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తన ఛాంబర్ లో తెలంగాణ గేట్వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ (టి- గేట్) విధానం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో పారిశ్రామిక శిక్షణ సంస్థ లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆధునిక అవసరాలకు ఇచ్చేలా ప్రభుత్వం ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏసీలుగా మార్చింది . అందులో భాగంగా తెలంగాణ గేట్వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ (టి- గేట్) విధానం తీసుకొచ్చిందన్నారు. జిల్లాలో అన్నిరకాల పరిశ్రమలు ఐటీఐ/ఏటీసీలతో ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకోవా లని ఆదేశించింది. ప్రతి సంస్థ సదరు ఐటిఐ, ఏటీసీ విద్యార్థులకు అప్రెంటిస్ షిప్, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేసింది. వీటిలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలోని పరిశ్రమలు, ప్రయివేట్ కంపెనీలలో సైతం ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు తెలియజేశారు. తదుపరి జరిపే ఐటీఐ, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లల్లో అడ్మిషన్ల కోసం ఐటీఐ కార్యాలయంలో గాని www.telangana. gov.inలో గాని సంప్రదించాలని కోరారు.

**ఏటీసీ సెంటర్లలో 6 కొత్త కోర్సులు**

ఏటీసీ సెంటర్లలో ప్రస్తుతం ఉన్న ట్రేడ్లు కాకుండా మరో ఆరు కొత్త కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ఆరు ఐటిఐ ,ఎటిసి ,సెంటర్లలో సీట్ల ఈ విధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. పటాన్చెరు ప్రభుత్వ ఐటిఐ లో మొత్తం 172 కి గాను, 92 సీట్లు ప్రవేశాలు జరిగాయని, 80 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటిసి లో 172 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఐటిఐ సంగారెడ్డి లో మొత్తం 388 కి గాను, 202లో సీట్లు ప్రవేశాలు జరిగాయి. ఇంకను 186 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటిసి లో 172 సీట్ల గాను 70 సీట్లు ప్రవేశాలు జరిగాయి. ఇంకను 102 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. హత్నూర ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ లో మొత్తం 108 సీట్లు గాను,39 అడ్మిషన్లు జరిగాయని, ఇంకా 69 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏటిసి లో 172 సీట్లకు గాను 69 సీట్లు అడ్మిషన్లు జరిగాయని, ఇంకనూ 103 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

జిల్లాలో మూడు ప్రభుత్వ ఐటిఐ , ఏటిసి లలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 31 వరకు ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అర్హత గల విద్యార్థిని ,విద్యార్థులు http://iti. telangana.gov.in వెబ్ సైడ్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డి .రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి అనిల్ కుమార్, ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ కమిటీ రితీష్ మిట్టల్, సత్యనారాయణ, టిఐ ప్రిన్సిపల్స్, సుబ్బలక్ష్మి తిరుపతిరెడ్డి ,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కొండాపూర్ మండలం పర్యటన



**కొండాపూర్ జులై 23 (జనం సాక్షి) :** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ రాజేంద్ర నగర్ సంస్థలో శిక్షణకు విచ్చేసిన త్రిపుర జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సిబ్బంది తో కలిసి కొండాపూర్ మండలంలోని తొగర్ పల్లి, అలియాబాద్, గ్రామలలో పర్యటించి డెవలప్మెంట్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనము, నర్సరీ సగ్రిగేషన్ షెడ్ లను వారి శిక్షణలో భాగంగా విజీట్ చేశారు. జిల్లా పరిషత్ లో జిల్లా అధికారి కే.జానకి రెడ్డి, డిప్యూటీ సీఈవో ఆర్. స్వప్న, జిల్లా పరిషత్ బృందము వారికి ఘనంగా స్వాగతం పలికారు. పంచాయితీరాజ్ చట్టం ద్వారా నిర్దేశించబడిన విధంగా ఏలా పనిచేస్తున్నాయో పి.పి.టి (పవర్ పాయింట్ ప్రజెంటేషన్) ద్వారా కొండాపూర్ ఎంపీడీవో ఎం. సత్తయ్య, వివరంగా వివరించారు. ఏపీఓ వీరప్ప, పంచాయతీ సెక్రెటరీలు నర్సమ్మ, అరుణ, ఈ.సి గణపతి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఫీల్డ్ తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం ద్వారా రూ.200 కోట్ల మంది మహిళలకు లబ్ధి

చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో రూ.200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు రూ.53.92 కోట్లు (516 సంఘాలకు), వడ్డీ లేని రుణాలు: రూ.10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: రూ.51. 30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: రూ.64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి, ఆర్‌డిఓ పాండు, ప్రజాప్రతినిధులు, ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




**చారకొండ, జూలై 23 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని కెఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిగా హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ సైనికులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరంగా పనిచేస్తుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు, గ్రామాలలో పార్టీ సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు తెలియజేసి పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ సైనికులు అందరినీ కలుపుకొని స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలియజేశారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఖేడ్ బీసీ బాలికల కళాశాల వసతిగృహం వార్డెన్ కె. శారద సస్పెన్షన్





## వార్డెన్ కుమారుడు అరెస్ట్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

## వసతి గృహంలోని ఇద్దరు ఔట్సోర్సింగ్ సిబ్బంది విధుల నుండి తొలగింపు

## జిల్లా బీసీ సంక్షేమ అధికారి విచారణ

## విచారణ నివేదిక ఆధారంగా చర్యలు

## ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 23 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ బిసి బాలికల కళాశాల వసతి గృహంలో వార్డెన్ కె.శారద, ఆమె కుమారుడు వసతి గృహంలోని విద్యార్థినులను వేధిస్తున్నట్లు మంగళవారం విద్యార్థులు ఆందోళన చేయడంతో స్పందించిన అధికారులు వార్డెన్ కె. శారద సస్పెన్షన్ చేయగా వార్డెన్ కుమారుడు తాజా మాజీ కౌన్సిలర్ రాజేష్ ను అరెస్ట్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు నమోదు చేశారు. అదే వసతి గృహంలోని ఇద్దరు ఔట్సోర్సింగ్ సిబ్బంది విధుల నుండి తొలగించినట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో, ఇతర విద్యాసంస్థలలో చదివే ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ హెచ్చరించారు. నారాయణఖేడ్ బిసి బాలికల కళాశాల వసతి గృహంలో వార్డెన్ కె.శారద, ఆమె కుమారుడు వసతి గృహంలోని విద్యార్థినులను వేధిస్తున్నట్లు వసతి గృహంలో ఉండే విద్యార్థినిలు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం తో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ ను ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి వసతి గృహం ను తనిఖీ చేసి విచారణ జరిపినట్లు తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా అక్కడ పనిచేస్తున్న వార్డెన్ కె. శారద ను సస్పెన్షన్ చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఇద్దరిని విధులనుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో వసతి గృహం సంక్షేమ అధికారిని సస్పెన్షన్ చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఇద్దరినీ తొలగించి సంక్షేమ అధికారి శారద కుమారుడు రాజేష్ పై ఫోక్సో కేసులో అరెస్టు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు బీసీ సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే బాలికలను ఎవరైనా వేధిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. బాలికలు ఎలాంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బాలికల భద్రత విషయంలో విశ్వాసంతో ఉండాలని ప్రభుత్వం దృష్టిలో మహిళ బాలికల సంరక్షణకు తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా ఆయా సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.




# పౌరుల పిర్యాదులపై తక్షణం స్పందించాలి

- రాత్రి వేళ గస్తీ, మహిళాల రక్షణ మన భాద్యత

**రాజాపూర్, జులై23(జనంసాక్షి) :**
జిల్లా పోలీస్ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా కొనసాగించేందుకు భాగంగా, మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం రోజు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులు, కేసుల పురోగతి, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ఆయుధాల భద్రత, సీసీ కెమెరాల పని స్థితి, ఔషధ నిల్వలు, కానిస్టేబుల్ గమనికలు తదితర అంశాలను పక్కాగా పరిశీలించారు. అలాగే పోలీస్ సిబ్బందితో ముఖాముఖీ సమావేశం నిర్వహించి వారి విధి నిర్వహణ, డ్యూటీ నిబద్ధతపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌లో ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన, మహిళల భద్రత, రాత్రి గస్తీల నిర్వహణ వంటి కీలక అంశాలపై ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. పౌరులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివానందం, ఎస్‌హెచ్‌ఓ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి : కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో ఔట్ శోర్సింగ్ పద్ధతిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలు తెలిపారు. నియమనిభంధనలు కలిగిన వారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని తెలిపారు. నియామకాలు రోస్టర్ పద్ధతి, మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబ డునని తెలిపారు. నారా యణపేట జిల్లా స్థానిక అభ్యర్థులకు మాత్రమే ఇవ్వబడుననీ, స్థానికత స్టడీ సర్టిఫికెట్ ఆధారముగా నిర్ధారించబడునని ఈ నియామకము పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఎంపిక చేయబడునని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 30లోగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో, అన్నీ పని దినాములలో ఉదయము 10.00 గంటల నుండి సాయంత్రము 5.00 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐకి వినతి

**రాజోలి, జులై 23 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల అధ్యక్షులు శశి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఐ గోకారికి వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిలో నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు ప్రాముఖ్యతనిస్తూ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చని, నేరగాళ్ళను సులభంగా గుర్తించవచ్చని, మరియు ప్రజల భద్రతకు భరోసా కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఇటీవల కాలంలో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని, ప్రజల భద్రతను మెరుగుపరచవచ్చని అన్నారు. ఈ వినతికి ఎస్ఐ సానుకూలంగా స్పందించినట్లు శశికుమార్ తెలిపారు. ఈసి ఆంజనేయులు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.






## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- లబ్ధిదారులకు రేషన్ కార్డు పంపిణీ - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ జులై 23 (జనం సాక్షి) :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, పాఠశాలల్లో క్యాంటీన్లు స్కూల్ యూనిఫాంలో తయారు వంటి ప్రభుత్వం పనులు మహిళలకు అందించి ఉపాధి కల్పిస్తున్నా మని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రెండు వారి కుటుంబాలలో కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయని, స్వయం శాఖ సంఘాల ద్వారా మహిళలు వారి జీవితంలో వారి మార్పులు వస్తాయని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యం సీఎం ఉద్దేశం అన్నారు.

**రేషన్ కార్డులు పంపిణీ :** గత పది సంవత్సరాల్లో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డును ఇవ్వలేదని, పెండ్లి అయిన పది సంవత్సరాల గడిచిన పిల్లలు పుట్టి పెద్దగా అయినా కూడా వారికి రేషన్ కార్డు గత ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాంగనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామన్న హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించి, రేషన్ బియ్యం కూడా పంపిణీ చేస్తామన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 203, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు 217 లబ్ధిదారులకు అందజేశారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పట్టణంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయడం ఉద్దేశంతో పట్టణం చుట్టూ లింక్ రోడ్డును కలిపి రింగ్ రోడ్డును ప్రారంభిస్తున్నమన్నారు.

## రైతులకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**- తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**



**తూప్రాన్ జులై 23 (జనం సాక్షి):** యూరియాకై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని ఫెర్టిలైజర్ షాపులలో అవసరానికి సరిపడ యూరియా సిద్ధంగా ఉందని పుకారులను నమ్మవద్దని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని 28 ఎరువుల దుకాణాలలో ఆకస్మికతనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే జరిగిన జిల్లా కలెక్టర్‌ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి యూరియాను వ్యవసాయ పనులకు వాడకుండా వేరే ఇతర కార్య కలాపాలకు వాడుతున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చిందని పక్కదారి పట్టకుండా ఉద్దేశంతో ప్రస్తావించడంతో ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం తూప్రాన్ డివిజన్ మొత్తంలో అన్ని మండలాల్లో రెవెన్యూ బృందం ఆధ్వర్యంలో 28 యూరియా దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగ కృష్ణ, ఎస్ఐ శివానందంతో కలిసి తూప్రాన్ పట్టణంలోని నటరాజ, హాకా, ఆగ్రోస్ యూరియా దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా షాపుల లైసెన్స్, నిల్వల రిజిస్టర్, విక్రయ ధరలు, నిల్వలు, నాణ్యత ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన యూరియాస్ సమయానికి సరఫరా అయ్యే విధంగా యూరియా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.

**యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి**



**పాపన్నపేట, జులై 23 (జనంసాక్షి):** యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, ఏవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి నాగమాధురి, ఏఎస్ఐ తుక్యయ్య హెచ్చరించారు. బుధవారం కొత్తలింగాయి పల్లి,యూసుఫ్ పేట,ఎల్లాపూర్ గ్రామాల లోని కోళ్ల ఫారంలో దాణా ను తనిఖీ చేశారు.దాణా తయారీ లో పదార్థాల వివరాలు, సంచులపై ముద్రణను పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు,రెవెన్యూ ఆర్ఐ శరత్ ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల కార్యశాల సమావేశం



**చేర్యాల జులై 23 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల మండల కేంద్రంలో స్థానిక కళ్యాణి గార్డెన్ లో మండల ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అధిక సంఖ్యలో సర్పంచు ఎంపీటీసీ, జెడ్పీటీసీ వార్డు మెంబర్లను గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలు ఉమారాణి, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, కాశెట్టి పాండు, మన్నె సత్య వర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుర్రారం బాల నరసయ్య, ఓబిసి మండల అధ్యక్షులు అప్పల బాబు, బూత్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఆవుల అజిత్ కుమార్, నాయకులు వడ్లకొండ వెంకటేశం గౌడ్, మాచర్ల ప్రవీణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాసుల మల్లేశం,పోలోజు రవి చారి, మారబోయిన మహేష్, కేతోజు చంద్రశేఖర్ చారి, కేతోజు సాయికుమార్ చారి, ఆవుల సందీప్ యాదవ్, బుచ్చెల్లి సహదేవ్, వినయ్, గుంటి రాములు, గర్నపెల్లి రాజు, బింగి మహేష్, గొండ్ల శ్రీనివాస్ జి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి హరీశ్ రావు ఆర్థికసాయం



**నంగునూరు, జులై 23, (జనం సాక్షి)** వాటర్ హీటర్ లో పడి తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరబోయిన పోచయ్య మనవరాలు చిన్నారి శ్రీ హన్విి (గౌరబోయిన నగేశ్ కుమార్తె)కు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ ద్వారా తక్షణ సహాయం కింద రూ.25 వేలను పంపించారు. నంగునూరు గ్రామానికి చెందిన గౌరవ బోయిన పోచయ్య కుమారుడు నగేశ్ కూతురు చిన్నారి శ్రీహన్వి (18 నెలల పాప) మూడు రోజుల కిందట ఇంట్లో ఆడుతూ వాటర్ హీటర్ లో ప్రమాదవశాత్తు పడింది. దీంతో పాపకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు పాపని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు బుధవారం నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చింతల(మంత్రి) రాంరెడ్డి, ఉల్లి మల్లయ్య, ఆకుబత్తిని రాము, కొండిల్ల రాజు, చౌదరి సంపత్ యాదవ్ లు బుధవారం ఆసుపత్రికి వెళ్లి హరీశ్ రావు పంపిన రూ.25 వేలు శ్రీహన్వి తండ్రి నగేశ్ కు అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. శ్రీహన్వి తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

**- గైర్హాజరైన వివిధ శాఖల ఉన్నతాధికారులు**

**న్యాల్ కల్, జులై 23, (జనం సాక్షి)** ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి, ఎంపికైన గ్రామ పంచాయతీలకు "జాతీయ అవార్డుల పురస్కారం" అందజేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు గైరాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఉత్తరుల మేరకు గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో.."ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక" కోసం వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీనివాస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి వివిధ శాఖలకు చెందిన13 గురు ఉన్నతాధికారులకు గాను కేవలం 7గురు అధికారులు మాత్రమే హాజరయ్యారు. మధ్యాహ్నం వరకు అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో సమావేశ మందిరం వెల వెల పోయింది. సమావేశానికి ఎంపీడీఓ, ఎంపీఓ, వైద్యాధికారి, ఏపీఓ, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈలు హాజరు అవ్వగా.. రెవెన్యూ, విద్య, గృహ నిర్మాణం, పశు వైద్యం, వ్యవసాయం, అంగన్వాడి, ఐకెపి, తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సమీక్ష సమావేశానికి గైర్హాజరయ్యారు. ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంతో సమావేశం మొక్కుబడిగా సాగింది.



## జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

**- ముగ్గురి పరిస్థితి విషమం ముగ్గురికి తీవ్ర గాయాలు**







**ఊర్కొండ జులై 23, (జనం సాక్షి)** ఆగి ఉన్న లారీని వెనకాల నుండి కారు ఢీకొన్న సంఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి – జడ్చర్ల జతీయ ప్రధాన రహదారిపై ఊరుకొండ పేట శివారులోని కాటన్ మిల్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనకాల నుండి కారు బలంగా వచ్చి ఢీకొనడంతో ఆరుగురికి తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ఏలికట్ట గ్రామానికి చెందిన యాదయ్య, ప్రశాంత్, లింగం, అభిలాష్, కిరణ్ , కుమార్ లుగా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. మెరుగైన వైద్యం కొరకు కుమార్, లింగం, యాదయ్య ను మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించారు. అభిలాష్, ప్రశాంత్, కిరణ్ స్వల్పంగా గాయాలు అయ్యాయి.